ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -123 | పేజీలు - 08 | వెల - 03/- | శుక్రవారం15 ఆగస్టు 2025

## ఆపరేషన్ సిందూర్
# చరిత్రాత్మకం

**రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు**
**ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం**
**ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం**
**స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్**
**ద్రవ్యోల్బణం తగ్గుముఖం ..బలంగా ఆర్థిక వ్యవస్థ**
**స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము**



**న్యూఢిల్లీ,ఆగస్టు 14, (రిపబ్లిక్ న్యూస్):** స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే మిగతా2లో...

## జగన్ ఇలాఖాలో
# టిడిపి పాగా

**- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీల్లో ఘన విజయం**

**- 30 ఏళ్ల తరవాత తొలిసారి పులివెందులలో గెలుపు**



**కడప,ఆగస్టు 14, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఉత్కంఠ రేపిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలకు తెరపడింది. నువ్వా...నేనా అంటూ.. రసవత్తరంగా సాగిన ఎన్నికల సమరంలో టిడిపి పైచేయి సాధించింది. మాటల యుద్ధాలు.. సవాళ్లకు ప్రతి సవాళ్లు.. ఘర్షణల మధ్య సాగిన ఎన్నికలకు ప్రజలు తీర్పు వెలువరించారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై టీడీపీకి ప్రజలు నీరాజనం పట్టారు. 30 సంవత్సరాల తర్వాత పులివెందుల గడ్డపై టీడీపీ తన సత్తా చాటుతూ విజయభేరి మోగించింది. అలాగే ఒంటిమిట్టలో నూ.. టీడీపీ భారీ విజయం సొంత మిగతా2లో...

## 30 ఏళ్ల తర్వాత చరిత్ర
# తిరగరాశాం

**కష్టపడిన నేతలు, కార్యకర్తలకు అభినందనలు**
**జడ్పీటిసిల విజయంపై చంద్రబాబు హర్షం**



**అమరావతి,ఆగస్టు 14, (రిపబ్లిక్ న్యూస్):** రెండు చోట్లా టీడీపీ ఘన విజయంపై సీఎం చంద్రబాబు స్పందించారు. కడప జిల్లా టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు మిగతా2లో...




## గతంలో నామినేషన్ వేసే అవకాశం కూడా లేదు

- పులివెందుల, ఒంటిమిట్ట విజేతలకు పవన్ అభినందనలు

## బాబుతో రాహుల్‌ది హాట్‌లైన్
# టచ్ అంటారా?

**నిరూపించే దమ్ము ఉందా చెప్పండి: జగన్‌కు షర్మిల సవాల్**




**విజయవాడ,ఆగస్టు 14, (రిపబ్లిక్ న్యూస్):** తెరవెనుక పొత్తులకు జగనే బ్రాండ్ అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. హాట్‌లైన్ అంటూ జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మోదీ, అమిత్‌షాతో జగన్‌దే హాట్ లైన్ టచ్ అంటూ విమర్శలు గుప్పించారు. ఆయనలా బలప్రదర్శన మిగతా2లో...




## కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38 మంది మృత్యువాత

**భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు**
**సహాయక చర్యలకు దిగిన ఎన్‌డిఆర్ఎఫ్ దళాలు**

# భారీ వర్షాలు.. ఉప్పొంగుతున్న చెరువులు

**జలాశయాల్లోకి పోటెత్తుతున్న వరద**
**ఏడుపాయల ఆలయం మూసివేత**
**హిమాయత్‌సాగర్ రిజర్వాయర్ 10 గేట్లు ఎత్తివేత**
**బ్రిడ్జిలపై నుంచి రాకపోకలు బంద్**



**హైదరాబాద్,ఆగస్టు 14, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో జలాశయాలు నిండుకుండల్లా మారాయి. చెరువులు, కుంటలు మత్తడి పోస్తుండటంతో రోడ్ల పై నుంచి వరద పారుతోంది. గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. మహబూబ్‌నగర్‌లో జాతీయ రహదారి తెగిపోయింది. హైదరాబాద్‌లోనూ వరద నీరంతా జంట జలాశయాల్లోకి చేరుతోంది. హిమాయత్‌సాగర్ గేట్లను ఎత్తడంతో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. వరద ప్రవాహం పలుచోట్ల రాకపోకలకు ఆటంకంగా మారింది. సింగూరు నుంచి నీరు విడుదల చేయడంతో ఏడుపాయల వనదుర్గా ఆలయం వద్ద వరద పోటెత్తింది. దాంతో ఆలయాన్ని తాత్కాలికంగా మూసేశారు. మూడ్రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో అధికార యంత్రాంగం కూడా అప్రమత్తమైంది.




## దొంగ ఓట్లతో గెలవడం గెలుపేనా..?

## మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

- అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే ఈ దుస్థితి
- ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే కారణం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్, హరీష్ రావు



**హైదరాబాద్,ఆగస్టు 14, (రిపబ్లిక్ న్యూస్):** వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు.

## పులివెందులలో అధికార
# దుర్వినియోగం

**- ఈ ఫలితాలను ఎలా నమ్మమంటారు: రోజా**



**అమరావతి,ఆగస్టు 14, (రిపబ్లిక్ న్యూస్):** పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంపై వైసీపీ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా ఎక్స్ వేదికగా స్పందించింది. గడిచిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల జెడ్పీటీసీ మిగతా2లో...

# జగన్ ఇలాఖాలో టిడిపి పాగా

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుంది. అయితే ప్రస్తుతం జరిగింది జడ్పీటీసీ ఉపఎన్నిక మాత్రమే. ఏడాది మాత్రమే పదవీ కాలం ఉంటుంది. అయినా రాజకీయ పార్టీలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం చేశాయి. అందుకే ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పోటాపోటీగా సాగిన పులివెందుల ఉపఎన్నిక స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. జడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో 30 ఏళ్ల తర్వాత పులివెందుల గడ్డపై ఆమె విజయభేరి మోగించారు. వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. వైకాపాకు 683 ఓట్లు లభించాయి. స్వతంత్ర అభ్యర్థులు, కాంగ్రెస్‌కు 100 లోపు ఓట్లు- లభించాయి. ఈ ఉప ఎన్నికలో 74 శాతం ఓటింగ్ నమోదైందని అధికారులు తెలిపారు. ఈ స్థానానికి తెదేపా, వైకాపా, కాంగ్రెస్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులతో కలిపి 11 మంది బరిలోకి దిగారు. ఈ ఎన్నికలో లతారెడ్డి గెలుపొందినందుకు రాష్ట్ర బిసి సంక్షేమశాఖా మంత్రి సవిత అభినందించారు. ఈ విజయం కోసం కష్టపడ్డ కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలోనూ తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. రెండు రౌండ్లలో కలిపి వైసీపీ అభ్యర్థి సుబ్బారెడ్డికి 6,351 ఓట్లు- రాగా.. టీడీపీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డికి 12,505 ఓట్లు- వచ్చాయి. టీడీపీ మెజారిటీ 6,154కు చేరింది. ఒంటిమిట్టలో టీడీపీ గెలవడంతో ఆ పార్టీ నేతలు టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు.

# 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశాం

(మొదటి పేజీ తరువాయి)

జరిగాయి కాబట్టి.. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాగే ఒంటిమిట్ట గెలుపుపైనా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్నికల్లో కష్టపడి టీడీపీకి ఘన విజయాన్ని సాధించిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ ఘన విజయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీ-డీపీ అభ్యర్థి ఘన విజయంపై మంత్రులతో మాట్లాడారు. కడప జిల్లాలోని టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పులివెందుల కౌంటింగ్‌లో 30 ఏళ్ల తర్వాత ఓటు- వేశామని ఓటర్లు స్లిప్ పెట్టారని .. అంటే అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయనేది ప్రజలు గమనించాలని సూచించారు. టీడీపీ నేతలు పులివెందుల విజయంపై ప్రజలను చైతన్యం చేసే విధంగా మాట్లాడాలని మార్గ నిర్దేశం చేశారు. పులివెందులలో జగన్ రెడ్డి అరాచకాల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారని నొక్కిచెప్పారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ఓటు వేశారనేది ఏపీలో ప్రజలకు తెలియచేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయని కూడా చెప్పాలని మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు.

# గతంలో నామినేషన్ వేసే అవకాశం కూడా లేదు

**● పులివెందుల, ఒంటిమిట్ల విజేతలకు పవన్ అభినందనలు**

**అమరావతి,ఆగస్టు 14, (రిపబ్లిక్ న్యూస్):** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థులు సాధించిన విజయం ఆయా మండలాల ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆయా మండలాల్లో విజయం సాధించిన లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు అభినందనలు తెలిపారు. ఇదే సందర్భంలో రాష్ట్రప్రజలకు పవన్ పంద్రాగస్ట్ శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా హయాంలో జరిగిన గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం నామినేషన్ కూడా వేయనీయలేదని ధ్వజమెత్తారు. నామినేషన్ వేద్దామనుకొన్నవారిపై దాడులు చేసి బెదిరింపులకు పాల్పడ్డారని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకగ్రీవాలకు వెసులుబాటు ఉంది కానీ, ఏకపక్షంగా సాగినప్పుడు ప్రజాస్వామ్యబద్ధమైన తీర్పు రాకపోవచ్చన్నారు. పులివెందులలో పోటీ- ఉండటం వల్లే.. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ తీర్పు వెల్లడించారన్నారు. ఇప్పటి వరకు ఏకగ్రీవం పేరుతో ఎవరూ పోటీ-లో లేకుండా చేసుకుంటూ వచ్చారని, ఇప్పుడు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల్లో పోటీకి ఆస్కారం కలిగిందని వెల్లడించారు. మూడు దశాబ్దాల తరవాత స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు నచ్చినవారికి ఓటు- వేసుకోగలిగామని పులివెందుల ఓటర్లు చెప్పారంటే అక్కడ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో రాష్ట్రమంతా అర్థం చేసుకుంటు-ందన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీ-సీ ఉప ఎన్నికల్లో నియమావళి ప్రకారం నామినేషన్ల పక్రియ సాగిందన్నారు. అభ్యర్థులు ప్రచారాలు చేసుకొన్నారని, ప్రజా తీర్పు స్పష్టంగా వెలువడిందని అన్నారు. ఈ పక్రియ ఇష్టం లేని పార్టీ ప్రతి దశలో కవ్వింపు చర్యలకు దిగిందని విమర్శించారు. ఎన్నికలు సజావుగా సాగటం నచ్చక, అసహనంతో ప్రభుత్వంపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేశారన్నారు. పోలింగ్ సందర్భంలో హింసకు తావు లేకుండా చర్యలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు పవన్ అభినందనలు తెలిపారు.

# బాబుతో రాహుల్‌ది హాట్‌లైన్ టచ్ అంటారా?

(మొదటి పేజీ తరువాయి)

యాత్రలు చేసి... జనాలపై కార్లు ఎక్కించడం రాహుల్‌కు తెలియదని ఎద్దేవా చేశారు. ఈ దేశ పౌరుల కోసం, భారత రాజ్యాంగాన్ని కాపాడే పోరాటం రాహుల్‌దని అన్నారు. చంద్రబాబుతో రాహుల్ హాట్‌లైన్ టచ్ లేదని మేం నిరూపిస్తాం. జగన్‌కి దమ్ముంటే సవాల్‌ను స్వీకరించాలి. పచ్చ కామెర్లు సోకినోడి లెక్క ఉంది జగన్ తీరు. సొంత పార్టీ నేతలు తప్పుడు పనులు చేసి అరెస్ట్ అయితే పరామర్శకు జగన్ మాదిరిగా రాహుల్ వెళ్లడం లేదు. తెరవెనుక పొత్తులకు బ్రాండ్ జగనే. అందుకే అందరూ అలా ఉంటారని అనుకుంటున్నారు. జగన్‌దీ నీతి మాలిన రాజకీయం. మోదీకి వంగి వంగి దండాలు పెట్టారు. భాజపా తీసుకొచ్చిన అన్ని బిల్లులకు మద్దతిచ్చారు. మాణిక్యం ఠాగూర్ గురించి చాలా చులకనగా మాట్లాడి.. జగన్‌కు సభ్యత, సంస్కారం లేదని నిరూపించుకున్నారు. మాణిక్యం ఠాగూర్ అడిగిన సవాల్ పై మాత్రం చర్చ చేయలేదు. జగన్‌కి దమ్ములేదని అర్థమైంది. జగన్ మోదీకి హాట్‌లైన్‌లో ఉన్నాడు కాబట్టే దత్తపుత్రుడు అన్నాం. ఆయనకు దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లి ప్రశ్నించాలి. ఓటు- చోరీపై పార్లమెంట్‌లో వివాదం జరుగుతుంటే నోరు మెదపరు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ పోరాటం చేస్తుంటే విమర్శలు చేస్తారా ? మోదీకి మద్దతు ఇస్తున్నట్లు- మాట్లాడతారా ? మీదో పార్టీ...మీరొక నాయకుడని షర్మిల మండిపడ్డారు.

# మచైల్ మాత యాత్రలో అపశృతి: 22 మంది మృతి



శ్రీనగర్:: జమ్మూ కశ్మీర్ రాష్ట్రం మచైల్ మాత యాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. వరదల్లో కొట్టుకొని పోయి 22 మంది మృతి చెందారు. కిష్త్వార్ జిల్లాలో కుంభ వృష్టితో మచైల్ మాత యాత్రకు వెళ్లే దారిలో భారీ వర్షం పడడంతో భక్తులు వరదల్లో కొట్టుకొనిపోయి 22 మంది మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మచైల్ మాత యాత్రను వెళ్లే భక్తులను నిలిపివేశారు. 65 మందిని రెస్క్యూ టీమ్ కాపాడారు. జమ్ము కశ్మీర్ భారీ వర్షాలు కురవడంతో కొండ ప్రాంతాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

# ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి)

78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్ప ందన ఇదని, దీనితో మన సాయుధ దళా లు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు- హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించామని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్ర్యం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు-ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం- 2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగా లను గుర్తుచేశార న్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణ ంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38 మంది మృత్యువాత



**● భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు ● సహాయక చర్యలకు తిగిన ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలు**

**శ్రీనగర్,ఆగస్టు 14, (రిపబ్లిక్ న్యూస్):** జమ్మూకాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ-గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం జరిగిన క్లౌడ బస్ట్‌లో 38 మంది మృత్యువాత పడ్డారని సమాచారం. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంటున్నారు. మేఘ విస్ఫోటనం కారణంగా సంభవించిన మెరుపు వరదలతో 38 మంది మరణించారు. 75 మంది తీవ్రంగా గాయపడ్డారు. మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉండడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. ఇక క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రికి జిల్లా యంత్రాంగం తరలించింది. మరో 70 మందిని సహాయక బృందాలు రక్షించాయి. మేఘ విస్ఫోటనం అనంతరం చోటు- చేసుకున్న పరిణామాలపై గవర్నర్, సీఎంలతో కేంద్ర మంత్రి అమిత్ షా ఫోన్ చేసి మాట్లాడారు. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ- కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వరద కారణంగా 12 మంది మరణించడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటు-ంబాలకు సానుభూతి తెలిపారు. అలాగే సహాయక చర్యలు తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంకోవైపు దేశ రాజధాని ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లో ఎడతెరపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు అంటే గురువారం ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో మరింతగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక హిమాచల్ ప్రదేశ్ అంతటా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించిన నాటి నుంచి ఇప్పటివరకూ 241మంది మరణించారని ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. వారంతా.. వర్షాధార విపత్తులతోనే మరణించారని వివరించింది.

# దొంగ ఓట్లతో గెలవడం గెలుపేనా..?

**అసలు ఓటర్లు ఇక్కడ ఓటే వేయలేదు**

**పులివెందుల ఫలితంపై అవినాశ్ రెడ్డి**



**పులివెందుల,ఆగస్టు 14, (రిపబ్లిక్ న్యూస్):** పులివెందుల జడ్పీటిసి ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి లతారెడ్డి దొంగ ఓట్లు వేసుకుని గెలిస్తే అది గెలుపేనా? అని వైఎస్సార్ సిపి ఎంపి అవినాష్ రెడ్డి ప్రశ్నించారు. అసలు ఈ ఎన్నికలో నిజమైన ఓటర్లు పోలింగ్ బూత్ లకే రాలేదని, టిడిపి నేతలు, కార్యకర్తలు దొంగ ఓట్లు- వేసుకున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ.. 'అసలు దీన్ని ఎలక్షన్ అంటారా?.. ఇంకేమైనా అంటారా?. మీరు గెలిచామని మీరు (టిడిపినేతలు) అనుకోవాల్సిందే తప్ప ప్రజలు అనుకునే అవకాశమే లేదు. ఎందుకంటే అసలు ప్రజలు ఓట్లు- వేస్తే కదా.. మీరు గెలిచాం అని చెప్పుకోడానికి?. మీ దొంగ ఓటర్లు కూడా మీరు గెలిచారు అని అనుకోరు. ఎందుకంటే జరిగిందతా వారికి తెలుసు కాబట్టి. వారితో ఓట్లు- వేయించలేదు కాబట్టి పులివెందుల మండల ఓటర్లు మీరు గెలిచారని అసలే అనుకోరు' అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ ఏజెంట్లను, ఓటర్లను బూత్‌లోకి రానివ్వకుండా చేసుకున్న పోలింగ్‌ను ఎలక్షన్ అంటారా? అని ఆయన ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఎవ్వరూ నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు. వీరికి గుణపాఠం చెప్పే రోజు వస్తుంది.. అప్పుడు నిజమైన ఓటింగ్‌తోనే వీళ్లకు గుణపాఠం చెబుదాం అని వ్యాఖ్యలు చేశారు.

# మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం -0.44శాతం ఉండగా, జాతీయ సగటు-2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో -0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా 1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం తగ్గుదల మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీ-ఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమని.. క్లూలెస్ కాంగ్రెస్ పాలనలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోందని.. హోప్‌లెస్ గవర్నమెంట్, హోప్‌లెస్ గవర్నెన్స్ అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలు చూపించి మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ కల్పనకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఐటీ-, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళ్లిందని, ఇప్పుడు ఆ రంగాలన్నీ కుదేలయ్యాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్ధవంతమైన చర్యలు చేపట్టాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా ఉండడానికి తక్షణమే ఆర్థిక సంస్కరణలు, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించాలని సూచించారు.

# పులివెందులలో అధికార దుర్వినియోగం

(మొదటి పేజీ తరువాయి)



పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 62 శాతం ఓటు- శాతం సాధించింది.. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో జరిగిన ఎన్నికల్లో 62 శాతం ఓట్లు- సాధించిన పార్టీకి, వైఎస్ జగన్ అన్నకు అనుకూల వాతావరణం నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో 8.95 శాతం ఓట్లు రావడం ఏమిటో? అని రోజా ప్రశ్నించింది. ఇక, సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అనుకూల గాలి వీచిన సమయంలో.. పులివెందుల జెడ్పీటీ-సీ పరిధిలో టీడీపీ 24 శాతం ఓట్లు సాధించింది అని ఆర్కే రోజా తెలిపింది. అలాంటి పార్టీకి ఎన్నికల హామీలు అమలు చేయకుండా, పులివెందుల మెడికల్ కాలేజీని అమ్మకానికి పెట్టిన.. ప్రతికూల పరిస్థితుల్లో 88 శాతం ఓట్లు- రావడం ఏమిటో? అని అడిగింది. అలాగే, ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులకు వరుసగా 0, 1, 2, 3, 4 ఓట్లు- రావడం అనుమానాలకు దారి తీస్తుంది అన్నారు. ఎన్నికల్లో పోటీ- చేసిన అభ్యర్థుల ఏజెంట్లు, వారి కుటుంబ సభ్యులు కూడా వారికి ఓటు వేయలేదా? అని ప్రశ్నించింది. ఇంకా విచిత్రంగా, పోటీ చేసిన అభ్యర్థి తన ఓటును కూడా తాను వేసుకోలేదు.. ఈ ఫలితాన్ని మన ం నమ్మాలా? అని మండిపడింది. అధికార దుర్వినియోగం, అవకతవకలతో పులి వెందుల తీర్పు ప్రజా తీర్పుఎలా అవుతుంది?అని మాజీ మంత్రి రోజా అడిగింది.

# యర్రగొర్ల వెంకటేశ్వరమ్మకు 60 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు



**నందిగామ ప్రతినిధి, ఆగస్ట్ 14 (రిపబ్లిక్ న్యూస్)** చందర్లపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన యర్రగొర్ల వెంకటేశ్వరమ్మ పేగు సంబంధిత సమస్యలతో బాధపడుతుండగా. ఈ విషయం స్థానిక నేతల ద్వారా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య దృష్టికి తీసుకురావడం జరిగినది. తక్షణమే స్పందించిన తంగిరాల సౌమ్య, తన సిఫార్సు లేఖ ద్వారా 60 వేల రూపాయల ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు పత్రాన్ని ఆమోదింప చేయించి. అనంతరం గ్రామ సర్పంచ్ కూటమి నేతల కలిసి తమ కార్యాలయంలోనే వెంకటేశ్వరమ్మ కి ఆ పత్రాన్ని గురువారం నాడు అందజేయడం జరిగినది. ప్రజల యోగక్షేమమే కూటమి లక్ష్యమని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. తన ఆరోగ్య సమస్యపై తక్షణమే స్పందించిన తంగిరాల సౌమ్యకు అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వెంకటేశ్వరమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

# అశ్వ డెంటల్ క్లినిక్ ఇంప్లిమెంట్ సెంటర్ వారికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 14 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణం సీఎం రోడ్డు నందు గురువారం నాడు వీరులపాడు మండలం పొన్నవరం గ్రామానికి చెందిన సీనియర్ తెదేపా నేత కడియాల నరసింహారావు కుమారుడి అశ్వ డెంటల్ క్లినిక్ ఇంప్లిమెంట్ సెంటర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నేతలతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ మేరకు అశ్వ డెంటల్ క్లినిక్ ఇంప్లిమెంట్ సెంటర్ వారి యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలను తెలియజేశారు.

# 17, 18 వార్డులలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 14 (రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం పట్టణ పరిధి లోని 17, 18 వార్డులలో లోతట్టు ప్రాంతాలను కూటమి నేతలతో కలిసి పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి నిన్న సాయంత్రం నుండి కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా 18 వ వార్డులోని రామన్నపేట రోడ్డు ప్రధాన రహదారిపై రాకపోకలకు అంతరాయం కలిగింది పరిస్థితిని తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ కూటమి నేతల సహకారంతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనంతరం లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్ర మంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము, 17 వ వార్డు కౌన్సిలర్ బాపట్ల సాంబయ్య,18 వ వార్డు కౌన్సిలర్ బండారు గంగమ్మ, శేషు, తెదేపా నాయకులు కొమరగిరి సత్యనారాయణ, ఇస్మాయిల్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట పట్టణంలో వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు14 (రిపబ్లిక్ న్యూస్)** గత మూడు రోజులుగా కురు స్తున్న భారీ వర్షాల ప్రభావంతో జగ్గయ్యపేట పట్టణంలోని వైవై కాలనీ, ఆర్టీసీ కాలనీ, దుర్గాపురం, చెరువు అలుగు, రైల్వే ట్రాక్ వద్ద రోడ్డు కోతకు గురైన ప్రాంతాలను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్వయంగా సందర్శించారు.
ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ అధికారులతో కలిసి నష్టపోయిన ప్రతి ప్రాంతాన్ని పరిశీలించి, సమస్యల పరిష్కారం కోసం అక్కడికక్కడే తగిన ఆదేశాలు జారీ చేశారు.
ఎమ్మెల్యే సంబంధిత అధికారు లకు శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తు పనులను తక్షణమే ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వర్షాల వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

# సొసైటీ ప్రెసిడెంట్ గా ఎన్నికైన రహమతుల్లాకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు14 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణం కాకాని నగర్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం నందు వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామ సొసైటీ ప్రెసిడెంట్ గా జనసేన పార్టీ నుండి ఎన్నిక కాబడిన షేక్ రహంతుల్లా కూటమి నేతలతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా నూతన సొసైటీ ప్రెసిడెంట్ గా ఎన్నిక కాబడిన రహమతుల్లాకు తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు14 (రిపబ్లిక్ న్యూస్)** భారీ వర్షాల కారణంగా వర్షపు నీరు పల్లపు ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల్లో ఎక్కువగా నిలిచి ఉందని దానిపై సదరు సంబం ధిత అధికారులు ఎప్పటి కప్పుడు చర్యలు చేపడుతున్నా రని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య తెలిపారు గురువారం పట్టణంలో పలు ప్రాంతాలలో స్థానిక నాయకులు కలిసి ఆయన పరిశీలించారు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ గత రెండు రోజుల నుండి ప్రజలను అప్రమత్తం చేస్తూ పరీక్షా భావ పరిస్థితుల వలన అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రజలు బయటికి రావాలని తెలిపినట్లుగా ప్రజలను ముందుగా మేలుకొలుపు చేయటం వల్ల ఎటువంటి నష్టం వాటిల్లకుండా ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉన్నారని అన్నారు ముంపు ప్రాంతాలలో ఉన్నవారు అధికారులను ఆశ్రయించాలని కోరారు ఎవరికైనా అత్యవసర పరిస్థితులు వస్తే అధికారులు చూపించిన నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు ఎప్పటికప్పుడు తమ పార్టీ కార్యకర్తలు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు పట్టణ పరిధిలోని పెద్ద మసీదు పక్కన గల కుమ్మరి బజారు పంట పొలాలు వెనక ఏరియా ఉమా కాలనీ పలు ప్రాంతాల్లో కలయతిరిగారు అధికారుల సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు పసుకాపర్లు రైతులు వర్షం పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు ముంపు ప్రాంతాలకు వెళ్ళవద్దని సూచించారు ఉమా కాలనీలో ఓ చిన్న రేకుల షెడ్డులో 90 సంవత్సరాల భార్య భర్త వృద్ధులు నివసిస్తున్న ఇంట్లోకి నీరు రావడంతో వారిని సురక్ష ప్రాంతానికి తరలించి వారికి కావలసిన నిత్యవసరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునుగంటి కామేశ్వరరావు, నియోజకవర్గ కో కన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు గంటా వెంకట్రావు, సీనియర్ నాయకులు షేక్ సైదా, రాఘవ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సన్నద్ధం

## జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ.

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు14 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 15వ తేదీన నిర్వహించనున్న రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి సర్వం సిద్ధంగా ఉంచినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.



ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్డీవో కె. చ్కైతన్యలు వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి ప్రాంగణాన్ని సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. త్రివర్ణ శోభిత వేడుకలకు సంబంధించి ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.రాజకుమారి, డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ కె.వి.జి. లలిత, ప్రోటోకాల్ డ్కెరెక్టర్ టి. మోహన్‌రావులు సమన్వయ కర్తలుగా వ్యవహరిస్తారన్నారు. ఏఎస్పి కాకినాడ పి దేవరాజ్ మనీష్ పరేడ్ కమాండర్‌గా, ఏపీఎస్పీ 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ పీవీ హనుమంతు పరేడ్ సెకండ్-ఇన్-కమాండ్‌గా, పరేడ్ అడ్జుటెంట్‌గాఏపీఎస్పీ శ్రీకాకుళం 1వ బెటాలియన్ జి.రఘు లు వ్యవహరించ నున్నారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కవాతులో ఏపీఎస్పీ రెండో బెటాలియన్ (కర్నూలు), ఏపీఎస్పీ 5వ బెటాలియన్ (విజయనగరం), తెలంగాణ స్టేట్ పోలీస్, ఏపీఎస్పీ 16వ బెటాలియన్ (విశాఖపట్నం), ఏపీఎస్పీ 3వ బెటాలియన్ (కాకినాడ), ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌సిసి బాలురు, ఎన్‌సీసీ బాలికలు, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏపీ రెడ్‌క్రాస్ సొసైటీ, ఏపీ సైనికల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ బృందాలు పాల్గొననున్నాయి. బ్రాస్‌బ్యాండ్స్ విభాగంలో కర్నూలు, కాకినాడ, విజయనగరం, మంగళగిరి, వెంకటగిరి, భకరాపేట, అనంతపురం, విశాఖపట్నం, ఏపీఎస్పీ బెటాలియన్‌తో పాటు ఎస్ఏఆర్ సీపీఎల్ హైదరాబాద్ యూనిట్ బ్రాస్, బ్రాస్‌బ్యాండ్స్ విభాగంలో పాల్గొంటాయని, మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్స్ పైప్‌బ్యాండ్, ప్రదర్శించనున్నా యని ఆయన తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్, గుప్తా, ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్, ప్రిన్సిపల్ సెక్రటరీ జి.ఏ.డి ముఖేష్ కుమార్ మీనా, అడిషనల్ డిజిపి ఎన్ మధు సూదన్‌రెడ్డి, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, అలంకృత శకటాలు పెరేడ్ లో పాల్గొంటాయన్నారు. రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, న్యాయమూర్తులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరుకానున్నా రన్నారు. ప్లానింగ్, సిఆర్‌డిఏ, పరిశ్రమలు, పౌరసరఫరాలు, ఆర్‌టిజిఎస్, పంచాయతీరాజ్, స్వచ్ఛంద్ర కార్పొరేషన్, అటవీ, రవాణా, ఏపి మ్యారెన్‌ట్కెన్ బోర్డు, వైద్య కుటుంబ సంక్షేమ, విద్య, వ్యవసాయ, సెర్ఫ్, మహిళా శిశు సంక్షేమం, హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌ట్కెల్స్, పట్టు పరిశ్రమ, టూరిజం, మెప్మా, ఎనర్జీ తదితర శాఖలకు చెందిన శకటాలు ప్రదర్శనలో పాల్గొంటాయని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# స్త్రీ శక్తి కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేద్దాం

## - ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు14 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేయ నున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకం స్త్రీ శక్తిని ఈ నెల 15న శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించనున్న దృష్ట్యా ఇందుకు సంబంధించిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో జిల్లా అధికారులు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించా లని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ సిటీ టెర్మినల్ లో స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సమన్వయ శాఖల అధికారులతో కలిసి పరిశీలిం చారు. శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి స్త్రీ శక్తి



పథకాన్ని ప్రారంభించనున్నారని, కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసమండలి సభ్యులు, శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లతో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులు, రోడ్డు రవాణా సంస్థ ఉన్నతాధికారులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే సభకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు స్వాగతం పలికి వారికి కేటాయించిన సీట్లలో ఆసీనులయ్యేలా సమన్వయ అధికారులు పర్యవేక్షించాల న్నారు. పెద్దఎత్తున మహిళలు కార్యక్రమంలో పాల్గొననున్న దృష్ట్యా వారికి అవసరమైన సీటింగ్ ఏర్పాట్లతో పాటు తాగునీరు సౌకర్యం కల్పించాలని. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అత్యంత ప్రతిష్టాత్మక స్త్రీ శక్తి కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతానికి జిల్లా అధికారులు. రాష్ట్ర రవాణా శాఖ ఇతర ఉన్నతాధికారుల సూచనల మేరకు సమన్వయం తో పనిచేయాలని సూచించారు.
ఏర్పాట్ల పరిశీలనలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఆర్‌డీవో కావూరి చైతన్య, వివిధ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు ప్రజాస్వామ్యానికి తీర్పు చెప్పారు

## పులివెందుల - ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలపై దేవినేని ఉమ వ్యాఖ్యలు

**విజయవాడ రూరల్ (గొల్లపూడి) ఆగస్టు14 (రిపబ్లిక్ న్యూస్)** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలలో టీడీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించిన నేపథ్యంలో, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. "జగన్‌కు ప్రజలు చెంపపెట్టు వేశారు"ఉప ఎన్నికల ఫలితాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్‌గా మారాయని ఉమా విమర్శించారు. "ప్రజాస్వామ్య పద్ధతిలో పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు ఇచ్చిన తీర్పు జగన్‌కు చెంపపెట్టు వేశారు. స్వాతంత్ర దినోత్సవానికి ముందురోజే పులివెందుల ప్రజలు నిజమైన స్వాతంత్రాన్ని పొందారు" అని ఆయన అన్నారు."కడపలో నాలుగు దశాబ్దాల తరువాత ప్రజాస్వామ్యం గెలిచింది"
కడప జిల్లాలో రిగ్గింగ్, దౌర్జన్యాలకు చరమగీతం పాడిన ప్రజలకు ఈ విజయం గుర్తుగా నిలుస్తుందని దేవినేని ఉమా పేర్కొన్నారు. జగన్ పాలనలో నామినేషన్లు వేసే హక్కుకూడా లేకుండా చేసిన అరాచకాలపై ప్రజలు తిరగబడ్డారని అన్నారు. "74% పైగా ఓటింగ్ జరిగి, వైసీపీ అభ్యర్థి డిపాజిట్ కూడా కోల్పోవడం అనేది ప్రజల కోపాన్ని అర్థం చేసుకునే వారికి బహిరంగ పాఠం" అని అన్నారు."పాపాలే శాపాలయ్యాయి ప్రజలు బుద్ధి చెప్పారు"



జగన్ కోరినట్లుగా ఎన్నికల కమిషన్ రీపోలింగ్ పెట్టినా, వైసీపీ ఓటమి తప్పలేదని ఉమా పేర్కొన్నారు. "తమ్ముడి అరాచకాలు, అన్నకు పడిన శాపాలుగా మారాయి. ప్రజలు తిరస్కరించిన తీర్పుతో జగన్ నైతికంగా రాజకీయంగా ఓడిపోయాడు" అని ఆయన విమర్శించారు. "చంద్రబాబు హాట్‌లైన్ ప్రజలతోనే" "14 నెలల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ వేల కోట్ల రూపాయలను ప్రజల ఖాతాల్లో జమ చేసింది. ఈ ఎన్నికలు కూటమి సుపరిపాల నకు ప్రజల నుండి వచ్చిన మద్దతుగా చెప్పాలి" అని ఉమా తెలిపారు. నారా లోకేష్ పాదయాత్రలో చెప్పిన హామీలు వడ్డీతో సహా నెరవేరుతున్నా యని, పులివెందుల ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిందని ఆయన అభిప్రాయపడ్డారు.
"జగన్‌కు శాసనసభకు వచ్చే ధైర్యం లేదు" "తాడేపల్లి ప్యాలెస్‌లో తల దాచుకుని ప్రజాస్వామ్యంపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు. దమ్ముంటే శాసనసభకు వచ్చి మాట్లాడా లని సవాల్ విసిరారు. ల్యాండ్ సాండ్ మైనింగ్ స్కాములతో ప్రజల డబ్బును దోచిన వ్యక్తి ప్రజాస్వామ్యంపై బోధించడం అర్థరహితం" అని ఉమా ధ్వజమెత్తారు.
"చంద్రబాబు వయస్సు కాదు. ఆదర్శం"
చంద్రబాబు నాయుడు వయస్సు కేవలం సంఖ్య మాత్రమేనని, ఆయన 18 గంటలపాటు పని చేయగల సత్తా ఉన్న నేత అని పేర్కొన్నారు. "కొబ్బరికాయ కొట్టడానికైనా నడుము వంచని వ్యక్తి వయస్సు గురించి మాట్లాడడం దౌర్భాగ్యం," అని ఉమా ఎద్దేవా చేశారు.
"రాబోయే స్థానిక ఎన్నికలకు ఇది దిక్సూచి" ఈ ఉప ఎన్నికలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు దిశను నిర్దేశించా యని ఉమా విశ్వాసం వ్యక్తం చేశారు. వైసీపీ ఫ్యాక్షన్ పాలనకు ప్రజలు చరమగీతం పాడారని, ఇక మీదట ప్రతి ఎన్నికలో టీడీపీ విజయం ఖాయమని అన్నారు. "ప్రజలే దేవుళ్లు. ప్రజాస్వామ్యాన్ని గెలిపించిన ప్రతి ఓటరుకు అభినందనలు" అని దేవినేని ఉమా తెలిపారు.

# ఈ నెల 17న జోగిపేట లో జరిగే జై భారత్ సామాజిక విప్లవ రణభేరి సభను జయప్రదం చేయండి!

**జై భారత్ విద్యార్థి నాయకులు రాబర్ట్, విజయ్, శివ కుమార్, రోహిత్, కిషోర్ కుమార్ ల పిలుపు**









**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి, జిల్లా అందోల్ నియోజకవర్గం జోగిపేట లో జై భారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర కన్వీనర్ ఖధిజ్ఞాసి డా.ముప్పారం ప్రకాశం ఆధ్వర్యంలో జై భారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఖధిజ్ఞాసి విజయవిహారం రమణమూర్తి ముఖ్య అతిథిగా ఈ నెల 17న జోగిపేట పట్టణంలో "గాంధీ అంబేద్కర్ ల ఆశయాల సాధన" కై జరిగనున్న మొదటి సభను జయప్రదం చేయాలని సంగారెడ్డి పట్టణంలోని ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టళ్లలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు గంగపురం రాబర్ట్, అరేటీ విజయ్, దుదగొండ శివ కుమార్, రెండ్లపల్లి రోహిత్, పల్లే కిషోర్ కుమార్ లు మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి గాంధీ అంబేద్కర్ ల కృషి వెలకట్టలేనిదని నేడు కుల మతాల పేరుతో మతోన్మాద శక్తులు ఈ దేశ మహనీయుల చరిత్రను వక్రీకరించి చెబుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ దేశ మహనీయుల చరిత్రను సత్యాన్ని సత్యంగా కేవలం జై భారత్ మాత్రమే చెబుతున్నాదన్నారు.
ఈ సభలో విద్యార్థులు, యువజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా పటేల్ విజయ్ కుమార్ నియామకం

**- బీజేపీ జిల్లా అధ్యక్షుల ద్వారా నియామకపత్రాలు**



**వికారాబాద్ జిల్లా, ఆగస్టు 14 (రిపబ్లిక్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ(బీజేపీ) వికారాబాద్ జిల్లాప్రధాన కార్యదర్శిగా తాండూరు పట్టణానికి చెందిన పటేల్ విజయ్ కుమార్ నియామకం అయ్యారు. వీరితోపాటు తాండూరు పట్టణానికి చెందిన పలువురికి బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గంలో చోటు లభించింది. జిల్లా ఉపాధ్యక్షులుగా సుదర్శన్ గౌడ్, పటేల్ సాయిరెడ్డిలు నియామకం కాగా, సహాయ కార్యదర్శులుగా జుంటుపల్లి వెంకట్, బంటారం లావణ్య, నియామకం అయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులకు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డా. రాజశేఖర్ రెడ్డి వారికి నియామకపత్రాలు అందజేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావు ఆదేశాల మేరకు వారికి కీలక పదువులను అప్పగించినట్లుగా ఆయన తెలిపారు. మరో వైపు నూతనంగా ఎంపికైన జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ
పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు

# విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

**-కల్హేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలంలోని బాచేపల్లి మినీ గురుకుల పాఠశాలను ఎస్సై మధుసూదన్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి, కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. అనంతరం, ప్రతి విద్యార్థికి ఎస్సై చేతుల మీదుగా దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కవిత, పోలీస్ సిబ్బంది లక్ష్మణ్, సాయి ప్రసాద్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# 10వ వార్డుల్లో వన మహోత్సవంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ



**రాయికల్ పట్టణం ఆగస్ట్ 14 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణంలోని పలు వార్డులో వన మహోత్సవంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో పట్టణంలో 10వ మొక్కలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటికి 2 నుండి 5 చెట్లు నాటలి అని చెప్పారు ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటి వార్డు ఆఫీసర్ ఎండి రజాక్,గంగరెడ్డి,నరేష్ మరియు బొద్దుల శివ కుమార్ ,వార్డు సభ్యులు ,మహిళలు పాల్గొన్నారు

# హర్గర్ తిరంగా ఇంటింటికి జాతీయ జెండా పంపిణీ,



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,ధర్మారం ఆగస్టు, 14 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ధర్మారం మండల శాఖ ఆధ్వర్యంలో హర్గర్ తిరంగా ర్యాలీ చేసారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ హర్గర్ తిరంగా ర్యాలీ అసెంబ్లీ ఇన్చార్జి, కొమ్ము రాంబాబు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ భారతీయుల జాతీయ భావం పెంపొందించే దిశలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఇంటింటికి జెండా పండగ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందరన్నారు ఈ కార్యక్రమంలో ధర్మారం బిజెపి మండల అధ్యక్షుడు తీగుళ్ల సతీష్ రెడ్డి, బిజెపి నాయకులు శ్రీనివాస్ మేడ వేణి, బిజెపి నాయకులు దేవి రాయలింగు, కొలిపాకం మనీ, గోనె సాయికృష్ణ, దేవి కొమరేష్, కొక్కుల బాలు, బిజెపి నాయకులు పాల్గొన్నారు,

# తాండూరు లో ఘనంగా తిరంగా ర్యాలీ

**జాతీయ జెండాలతో బైకు ర్యాలీ నిర్వహించిన బిజెపి శ్రేణులు**





**తాండూరు ఆగస్టు 14 (రిపబ్లిక్ న్యూస్)**తాండూరు పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నీ ఘనంగా నిర్వహించారు గురువారం బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం అధ్యక్షతన పార్టీలకు అతీతంగా నాయకులు పలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణంలోని నెహ్రూగంజ్ , గాంధీచౌక్ ,శివాజీ చౌక్, పట్టణం లో నీ ప్రధాన వీధిలోకుండా జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశం 79వ స్వతంత్ర దినోత్సవం వేడుక శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ గర్ తిరంగా ర్యాలీలో భాగంగా ప్రతి భారతీయ పౌరుడు తన ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని అన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

**సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి పండిత్**




**తాండూరు ఆగస్టు 14 (రిపబ్లిక్ న్యూస్ )**
ఈనెల 16వ తేదీన తాండూరు పట్టణంలో జరిగే జిల్లా సిపిఐ పార్టీ మహాసభ ను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి పండత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన పట్టణంలోని సమాద్ ఫంక్షన్ హాల్లో సిపిఐ పార్టీ జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యురాలు పద్మ హాజరవుతున్నట్లుగా తెలిపారు. సిపిఐ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఇట్టి మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాండూర్ పట్టణ కార్యదర్శి మునీర్ హైమద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సురేష్ తదితరులు ఉన్నారు

# వ్యవసాయ రైతులను ఆదుకోవాలి

**భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల కు పరిహారం చెల్లించాలి.**

**పంచాయతీ రెవిన్యూ అధికారులు గ్రామాలు సందర్శించి సర్వే నిర్వహించాలి.**

**వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్.డిమాండ్.**



**యాలాల ఆగస్టు 14 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలలో కురుస్తున్న భారీ వర్షాలకు రైతులకు భారీగా నష్టం జరిగిందని ప్రభుత్వం వెంటనే వీరిని ఆదుకోవాలనివ్యవసాయ కార్మిక సంఘం, కుల వ్యతిరేక పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. గురువారం యాలాల మండల పరిధిలోని హాజీపూర్, కిష్టాపూర్ గ్రామాలలో భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న వరి పొలాలను వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించారు
ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ... గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా కిష్టాపూర్ గ్రామ సమీపంలోని చెరువు కాలువల నిర్మాణం అసంతృప్తిగా మిగిలిపోవడం తో చెరువులోని నీళ్లు నిండి వరి పొలాల్లోకి భారీగా వరద నీరు ప్రవహించడంతో వరద నీటి మూలంగా కాలువ దిగువ బాగాన ఉన్న అనేకమంది రైతుల యొక్క 25 ఎకరాలు వరి పంట పొలాల కు తీవ్రమైన నష్టం జరిగిందని అన్నారు.. కావున వరదల వల్ల నష్ట పోయిన గ్రామాలను ప్రభుత్వ అధికారులు వెంటనే సందర్శించి నష్టపోయిన రైతులను గుర్తించి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నక్కల లక్ష్మప్ప,గుద్దేటి బావప్ప, గుద్దేటి హన్మంతు,కొండాపురం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 9 అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం వారోత్సవాల ముగింపు సభ విజయవంతం చేయాలి

**- మర్మల మల్లేశ్వరి జిల్లా ఉపాధ్యక్షురాలు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టాగ్స్)**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
ప్రపంచ ఆదివాసి దినోత్సవం వారోత్సవాల ముగింపు సభ జయప్రదం చేయాలని, వేమనపల్లి మండలంలోని బుయ్యారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టాగ్స్) జిల్లా ఉపాధ్యక్షురాలు మర్మల మల్లేశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టాగ్స్) ఆధ్వర్యంలో 08 ఆగస్టు 2025 నుండి 16 ఆగస్టు 2025 వరకు వారం రోజుల పాటు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ వారం రోజులపాటు గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణలు, సభలు, సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది. ముగింపు సందర్భంగా ఈ నెల 16 న కోటపల్లి మండలం జనగామ గ్రామం లో జెండా ఆవిష్కరణ ఉంటుంది, మదనం పోచమ్మ ఆలయం నుండి సుపాక గ్రామం వరకు ర్యాలి ఉంటుంది, సుపాక గ్రామం లో జెండా ఆవిష్కరణ, ఆ తర్వాత 'ముగింపు సభ' నిర్వహించడం జరుగుతుంది. ఆట, పాట, సంస్కృతి, సాంప్రదాయాలు, కళారూపాలతో ఈ సభ అంగ రంగ వైభవంగా నిర్వహించ బడుతుంది. ఈ సభకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ పి చంద్రయ్య, అతిథులుగా కోటపల్లి %జ×% భన్సిలాల్, కోటపల్లి %వా×% రాజేందర్, మరియు ముఖ్య వ్యక్తులుగా కోట శ్రీనివాస్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టాగ్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పోలం రాజేందర్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టాగ్స్ రాష్ట్ర నాయకులు, నేర్పల్లి అశోక్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టాగ్స్ రాష్ట్ర నాయకులు, కొరెంగ మాల తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టాగ్స్ రాష్ట్ర నాయకులు హాజరు అవుతున్నారు. కాబట్టి ర్యాలీ, సభ లో ఆదివాసీలు, అధికారులు, మేదావులు, ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము, అని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఆదివాసి కిరణ సంఘం నాయకులు మర్మల నాగమల్లు, ఆర్ష లక్ష్మి, లోల్క జయ, మర్మల కమల, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'కెపిఎస్' స్కూల్ లో అలరించిన ముందస్తు 'జన్మాష్టమి' వేడుకలు

**-ఆకట్టుకున్న కృష్ణుడు, గోపికా వేషధారణలు**



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 14 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని కెపిఎస్ స్కూల్లో గురువారం ముందస్తు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తి భావంతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు శ్రీ కృష్ణుడు, రాధ వేషధారణలో పాల్గొని మథుర వాతావరణాన్ని గుర్తు చేశారు. వేడుకలో "వుట్టి" (కుండ పగలగొట్టడం) కొట్టే కార్యక్రమం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చిన్ని కృష్ణ వేషధారణలో ఉన్న విద్యార్థులు తాడుకు కట్టిన కుండను పగలగొట్టి, శ్రీ కృష్ణుడి లీలలను ప్రతిబింబించారు. ఆనందం, ఐకమత్యాన్ని చాటుతూ హర్షధ్వానాలు, ఆశీర్వచనాలతో వేడుక ముగిసింది. ఈ పవిత్రమైన వేడుక అందరికీ మరపురాని జ్ఞాపకాలను అందించిందని కెపిఎస్ స్కూల్ కరెస్పాండంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరంలో ఆర్డిఓ కావూరి చైతన్య ఆకస్మిక పర్యటన

**అధికారులతో కలిసి పలుప్రాంతాల్లో పర్యటన**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ**
**ప్రతినిధి, ఆగస్ట్14 (రిపబ్లిక్ న్యూస్)**
గురువారం ఉదయం భారీ వర్షంతో జలమయమైన ప్రాంతాలు, ముఖ్యంగా న్యూ రాజరాజేశ్వరి పేట లోని దేవినేని వెంకటరమణ మున్సిపల్ హై స్కూల్ పునరావాస కేంద్రాన్ని, బుడమేరు పరివాహక ప్రాంతాలను పరిశీలించిన ఆర్డీఓభారీ వర్షాలతో ముంపుకుగురైన లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం నగరపాలక సంస్థ ముందస్తుగా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలు, జలమయమైన లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీటిని తోడే ఏర్పాటును ఆర్డిఓ కావూరు చైతన్య, తాసిల్దార్ సూర్యారావు తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పునరావాస కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి సిద్ధంగా ఉంచాలన్నారు.

# కారు చీకట్లో 'జనగాం'

**- సుమారు 12 గంటల పాటు విద్యుత్ సరఫరా బంద్ - తీవ్ర ఇబ్బందులు పడిన గ్రామస్తులు**

**- విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం - దోమల బెడదతో ఇబ్బందులు పడిన ప్రజలు**

**పెద్దేముల్, జూలై 14(రిపబ్లిక్ న్యూస్):** విధి నిర్వహణలో కొంతమంది విద్యుత్ శాఖ అధికారులు అలసత్వం వహిస్తున్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామంలో బుధవారం రాత్రి 7.50గంటల నుంచి పలు లైన్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో గ్రామస్తులు రాత్రి నుంచి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అసలే వర్షాకాలం ఉండటంతో దోమల బెడదతో డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు వస్తున్నాయి. చిమ్మ చీకట్లు ఉన్న.. వ్యాధులు ప్రభలినకూడా అధికారులు "వీ డోంట్ కేర్" అంటున్నారు. గ్రామంలో వీధిలైన్‌తో పాటు పలు ఇళ్లల్లో కరెంటు సరఫరా లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. విషయాన్ని స్థానిక విద్యుత్ శాఖ అధికారుల



దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువస్తుందని పలువురు పేర్కొంటున్నారు. చినుకుపడితే చాలు విద్యుత్ సరఫరా ఆగిపోతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖలో పనిచేసే కొంతమంది స్థానిక ప్రాంతానికి చెందిన అధికారులు కావడంతో ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం రాత్రి 7 తర్వాత నిలిచిపోయిన విద్యుత్ సరఫరా గురువారం ఉదయం 7.16 కు విద్యుత్ పునరుద్ధరణ చేశారు. సుమారుగా 12 గంటల పాటు విద్యుత్ సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు చీకట్లో ఇబ్బందులు పడ్డారు. స్థానిక లైన్ మెన్ చంద్రశేఖర్ విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సమస్యను చెప్తే పెడచెవిన పెడుతున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ప్రజలకు సక్రమంగా సేవలు అందించని ఇలాంటి లైనుమెన్ పై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న బవనాసి, సుద్ధవాగు

**నీట మునిగిన మొక్కజొన్న, సోయాబీన్ పంటలు- దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు**

**ఎకరాకు 40వేలు నష్టపరిహారం ఇచ్చి, రైతులను ఆదుకోవాలి:-ఏపీ రైతు సంఘం డిమాండ్**

**వరద నీటిలో మునిగిన మొక్కజొన్న, తదితర పంటలను పరిశీలిస్తున్న ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్**











**పాములపాడు ఆగస్టు-14 రిపబ్లిక్ న్యూస్:-** జిల్లావ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీట మునిగిన పంటలకు ఎకరాకు 40000 రూపాయలకు చొప్పున నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని, చేలిమిల్ల గ్రామ సమీపంలో నీట మునిగిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భముగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి- ఎ.రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ముఖ్యంగా ఆత్మకూరు, పాములపాడు, వెలుగోడు, మిడుతూరు, రుద్రవరం, బండిఆత్మకూరు మండలాలలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయన్నారు. ఈ వర్షాలకు పంటలు పూర్తిగా నీట మునిగి దెబ్బతిన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఆరుగాలం కష్టించి రైతులు పంటలను వేసుకున్నారని అయితే వరుణుడు ఉగ్రరూపం దాల్చడంతో రైతులు కష్టాల పాలు అయ్యారన్నారు మిడుతూరు మండలంలోని, జలకనూరు చెరువుకు గండి పడిందని అయితే ఇప్పటివరకు ఆ గండిని పూడ్చలేదని ఆయన అన్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి గండిని పూడ్చి నీట మునిగిన వందలాది ఎకరాల పంట నష్టాలను అంచనా వేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాములపాడు మండలంలోని చెలిమిల్ల, లింగాల, ఇస్కాల గ్రామాలు పంట పొలాలు సుద్ధ వాగు బోనాసి ఉధృతికి ముఖ్యంగా మొక్కజొన్న సోయాబీన్ పంటలు కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్నాయన్నారు. ఎస్ఆర్ఎంసికి హెడ్ లెటర్ పెట్టి బవనాసి ,సుద్ధవాగు నీళ్లను మళ్లించి ఈ గ్రామాల పంట పొలాలు నీట మునగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు అంతే కాకుండా ఇండ్లలోనికి కూడా వరద నీరు వచ్చి చేరుతుందని దానితో ఆయా గ్రామాల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారన్నారు. వరద రాజస్వామి ప్రాజెక్టుకు రెండు గేట్లు ఎత్తివేయడంతో ఆ నీరు సుద్ధ వాగు పొంగి వందలాది ఎకరాలు నీటమునిగాయన్నారు కొత్తపల్లి మండలంలోని, బావాపురం, నందికుంట మధ్య వాగు ఉధృతంగా ప్రవహిస్తుందన్నారు. లో లెవెల్ రోడ్డు నిర్మాణం ఉండటం వల్ల ఈ ప్రభావంతో అక్కడ పంట పొలాలన్నీ నీటమునిగాయన్నారు. దానితో కొత్తపల్లి మండలంలోని, సింగరాజుపల్లె, శివపురం, ఎర్రమటం గ్రామాలకు ఆత్మకూరు రాకపోకలు కూడా నిలిచిపోయా అన్నారు. మిడుతూరు మండలంలోని, జలగునూరు వద్ద చెరువుకు గండి పడిన సంఘటనతో చెరువు బలహీన పడిందని అక్రమ వాడకం వల్ల కూడా ఇది జరిగిందన్నారు. అనేకసార్లు కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు చెరువు బలహీన పడిందని సమస్యను అనేకమార్లు విన్నపించామని వారు పెడచెవిన పెట్టడంతోనే ఈరోజు జలకనూరు చెరువుకు గండిపడి వందలాది ఎకరాలు నీట మునిగి పంటలు దెబ్బతిన్నాయన్నారు. సత్వరమే జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులు స్పందించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి.స్వామన్న మాట్లాడుతూ కౌలు రైతులు మొక్కజొన్న, సోయాబీన్ పంటలు వేసుకొని ఈ వర్షాలకు ఎక్కువగా నష్టపోవడం జరిగిందని తక్షణమే వ్యవసాయ రెవెన్యూ అధికారులు నష్టపోయిన పంట వివరాలు నమోదు చేసుకుని రైతులకు తక్షణమే ఎకరాకు- 40,000/- రూపాయలు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.వెంకటేశ్వరరావు, ఎస్.బాలయ్య, ఎం.రాజు, రంగస్వామి, ఎస్సార్. రమణ, శివన్న, హరీష్, బాలకృష్ణ, నడిపెన్న,తదితర రైతులు పాల్గొన్నారు.

## భర్తకు మద్యం తాగే అలవాటు ఉందని భార్య ఫ్యాన్ కు ఉరి



**ఓర్వకల్ ప్రతినిధి, ఆగస్టు 14, (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం,ఓర్వకల్లు గ్రామానికి చెందిన రెడ్డి పోగు భారతి, వయసు 31 సంవత్సరాలు, తన భర్త ఏ భాను ప్రకాష్ మద్యం త్రాగే అలవాటు ఉన్నందున తనకు తన భర్తకు మనస్పర్ధలు ఉన్నాయి అని గురువారం మధ్యాహ్నం 1:00 గంటలకు తన భర్త మద్యం త్రాగి ఇంటికి రాగా ఇంకా జీవితంలో తన మద్యం త్రాగడం బందు చేయడు అని మనస్తాపం తో జీవితంపై విరక్తి చెంది చనిపోవాలనే ఉద్దేశంతో వారి ఇంట్లో హాల్లో ఉన్న ఫ్యాన్ కి చీరతో ఉరివేసుకొని చనిపోయింది తన తండ్రి రెడ్డి పోగు మాదన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓర్వకల్ ఎస్సై సునీల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనది

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు, కేసు నమోదు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15రిపబ్లిక్ న్యూస్** జహీరాబాద్ నియోజకవర్గం హద్నూర్ మండల ఎస్సై దోమ సుజిత్ తెలిపిన వివరాల ప్రకారం.. పెట్రోలింగ్ సమయంలో మహారాష్ట్రకు చెందిన టవేరా వాహనాన్ని తనిఖీ చేయగా, పిడిఎస్ బియ్యాన్ని కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. నాల్కల్ మండలంలోని లబ్ధిదారుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి, కర్ణాటకలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు డ్రైవర్ సునీల్ కుమార్ గురువారం వెల్లడించాడు. పేదల మోసానికి పాల్పడుతూ, అనుమతి లేకుండా బియ్యాన్ని తరలిస్తున్న డ్రైవర్పై కేసు నమోదు చేసి, బియ్యాన్ని ఏఎంసీ సెంటర్కు తరలించారు.




## టీడీపీ నేతలు జోబులోకి డబ్బులు వేసుకున్నారు తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదు : బైరెడ్డి సిద్దార్థ రెడ్డి

**: మద్దిగుండం చెరువును పరిశీలించిన బైరెడ్డి సిద్దార్థ రెడ్డి**

**: గత 2018 సంవత్సరంలో టీడీపీ పాలనలో నీరు చెట్టు కింద చేసిన నాసిరకం పనుల వలనే ఈ గండికి కారణం**



**నందికొట్కూరు , ఆగష్టు 14, రిపబ్లిక్ న్యూస్ :** గత నాయకులు చేసిన తప్పిదమే జలకనూరు మద్దిగుండం చెరువు తెగడానికి కారణమని రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి అన్నారు. గత 2018 సంవత్సరంలో టీడీపీ ప్రభుత్వంలో చేసిన నీరు చెట్టు పనులు ఇష్టానుసారంగా నాణ్యత లేకుండా చేయడం వలనే జలకనూరుబీ గ్రామంలో ఉన్న మద్దిగుండం చెరువు గండి పడిందని ఇది పూర్తిగా టీడీపీ నాయకులు చేసిన నాసిరకం పనుల వలనే ఇలా గండి పడిందని తెలిపారు. చెరువుకు గండి పడి మూడు రోజులు అవుతున్న ప్రభుత్వం ఎందుకు పుర్చలేదని,ఇక్కడ ఉన్న స్థానిక నేతలు ఏమి చేస్తున్నరని అన్నారు..మద్దిగుండం చెరువు పనుకు త్వరత గతిన పూర్తి చేయక పోతే రైతుల పక్షాన మేము పోరాడతామని ఈ చంద్రబాబు ప్రభుత్వాని నిలదీస్తామని హెచ్చరించారు.

## ట్రాక్టర్ బోల్తా పడి ఒక వ్యక్తి మృతి




**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 14 రిపబ్లిక్ న్యూస్** చిత్తూరు జిల్లా,చౌడేపల్లిమండలంలోని చారాల గ్రామపంచాయతీ,చారాల గ్రామంనికి చెందిన బాలసుబ్రమణ్యం కుమారుడు, రవితేజ, వయస్సు 25 సంవత్సరాలు, కులము ఎస్సి, అను అతను గ్రామ సమీపంలో పంట పొలాల్లో ట్రాక్టర్ దున్నుతు ఇంకొక పొలంలోకి వెళ్లడానికి గేనేము ఎక్కుతుండగా అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తాపడడంతో తలకు తీవ్రమైన గాయం కావడంతో గమనించిన స్థానికులు హుటాహుటిన పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తుండగా మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## నిరుపేద యువతి వివాహానికి ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ రాయికల్ వారి సహాయం



**రాయికల్ రురల్ ఆగస్ట్ 14 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన మామిడిపెల్లి శ్వేత %ం/శీ% లచ్చయ్య చిన్న తనం లోనే తండ్రిని కోల్పోయి అద్దె గృహంలో కిరాయికి ఉంటూ డిగ్రీ పూర్తి చేసింది.శ్వేత వివాహము కుదరగా తమ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలుసుకొని ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ రాయికల్ వారి ఆధ్వర్యంలో దాతలు సహకారంతో పెళ్లికి సరిపడు సరుకులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫస్ట్ అధ్యక్షులు విక్రమ్ సభ్యులు ప్రవీణ్ ,అన్వేష్,రిషి,మరియు రాజేందర్,శేఖర్,మహేష్,మారుతీ తదితరులు పాల్గొన్నారు

## భీష్మ పితమహా విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీమంత్రి జీవన్ రెడ్డి



**రాయికల్ రూరల్ ఆగస్ట్ 14 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండలోని చర్ల కొండాపూర్ గ్రామంలో గంగపుత్ర భీష్మ పితామహ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీమంత్రి జీవన్ రెడ్డి పాల్గొనీ పూలమాల వేశారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజరెడ్డి, మండల్ నాయకులు గుర్రం మహేందర్,తలారి రాజేష్, యువకులు ,గంగపుత్ర కుల సంఘ నాయకులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే జరుపుకున్న జూనియర్ బాలికల కళాశాల విద్యర్థినులు




**పుంగనూరు ప్రతినిధి ఆగష్టు 14 (రిపబ్లిక్ న్యూస్) :** మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల జూనియర్ కళాశాల నందు ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారులు తిరుమలమ్మ, కేశవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ జిల్లా స్థాయిలోనే గతంలో రెండు సంవత్సరాలు ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించడం హర్షించదగ్గ విషయమని ఇందుకు బాగా కృషి చేసిన వైస్ ప్రిన్సిపాల్ అమరనాథ్ రెడ్డి ని అధ్యాపక బృందం విజయలక్ష్మి ,రమణప్ప, సోమశేఖర్ ,సుదర్శన్ ,రాజన్న సార్లను కొనియాడారు. నేటి సమాజంలో అమ్మాయిలు రాణించాలంటే విద్య ప్రధానం అని తిరుమలమ్మ తెలియజేశారు. మన చౌడేపల్లి లో బాలికల కళాశాల ఏర్పాటు చేయడం వలన బాలికలు సద్వినియోగం చేసుకొని విద్యనభ్యసించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వము విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసిందని ఉచితంగా విద్యార్థి కిట్లను అందిస్తున్నదని వీటిని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని రాణించాలని ఎంఈఓ కేశవరెడ్డి తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి, పరిమళ,ఆనంద్, శ్రీనివాసులు పూర్వ ఉపాధ్యాయులు మురళి,ఈశ్వర్ ,సుధాకర్ పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 14 (రిపబ్లిక్ న్యూస్)** హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి కార్గిల్ చౌరస్తా వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ మాట్లాడుతూ 79,వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచానికి మన దేశశక్తిని చాటిన సైనికుల వీరత్వానికి ప్రతీకగా నిలిచిన ఆపరేషన్ సింధూర్ విజయం పట్ల గర్వంతో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేసి, దేశభక్తిని చాటుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేణి మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, చెట్లపల్లి సాగర్, మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్, సీనియర్ నాయకులు పోతుగంటి శ్రీనివాస్, జక్కుల జగదీశ్వర్, గిన్నెల అశోక్, ఉపాధ్యక్షులు కంఠం ఉదయ్, ఆదిపెల్లి మహేష్ గౌడ్, అక్కినపల్లి వెంకటరమణ, కార్యదర్శులు రాధారపు సత్యనారాయణ, మేకల గణేష్, అందరతి రమేష్, జక్కుల ప్రవీణ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాళేశ్వరం జూలపల్లి మీదుగా కామారెడ్డి స్టేట్ హైవే ని ఏర్పాటు చేయ్యాలి అని లేఖ వ్రాసిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

## ధన్యవాదాలు తెలిపినస్టేట్ హైవే సాధన సమితి కన్వీనర్ మారం తిరుపతి యాదవ్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూలపల్లి ఆగస్టు 14 (రిపబ్లిక్ న్యూస్ )** గత సంవత్సరకాలంగా కాళేశ్వరం నుండి కామారెడ్డి వరకు జూలపల్లి మండలం మీదుగా స్టేట్ హైవే గా గుర్తించాలని సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టి జూలపల్లి మండలంలోని ప్రజల నుండి సంతకాల సేకరించి, మండల మాజీ ప్రజాప్రతినిధుల లేఖలతో ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఎంపీలకు లేకలు అందించమని అందులో భాగంగా కరీంనగర్ ఎంపీ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అట్టి లేఖకు స్పందించి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కి స్టేట్ హైవే ప్రాధాన్యతను వివరిస్తూ లేఖ వ్రాయడం చాలా సంతోషమని వారికి జూలపల్లి మండల ప్రజల తరపున, స్టేట్ హైవే సాధన సమితి తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నమని స్టేట్ హైవే సాధన సమితి కన్వీనర్ మారం తిరుపతి యాదవ్ తెలిపారు రానున్న రోజులలో జూలపల్లి మండలం అభివృద్ధి చెందాలని దానికి స్టేట్ హైవే ఎంతో దోహదపడుతుందనే ఉద్దేశంతో స్టేట్ హైవేగా జూలపల్లి మండల డబుల్ రోడ్డును గుర్తించాలనే సంకల్పంతో ఈ ఉద్యమాన్ని చేపట్టామని స్టేట్ హైవే సాధన సమితి కన్వీనర్ మారం తిరుపతి యాదవ్ అన్నారు

# విదేశీ వస్తువులను బహిష్కరిద్దాం.. స్వదేశీ వస్తువులనే కొందాం

## - సమరయోధుల స్ఫూర్తితో విద్యార్థుల భారీ తిరంగ ర్యాలీ

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 14 (రిపబ్లిక్ న్యూస్)**
విదేశీ వస్తువులను బహిష్కరిద్దాం..స్వదేశీ వస్తువులనే కొందామని నగరంలో విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీని గురువారం నిర్వహించారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ స్ఫూర్తి, సేవా భావాన్ని ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతో కర్నూలులో గురువారం అద్భుత దృశ్యం కనువిందు చేసింది. మాంటిస్సోరి విద్యాసంస్థల ఆధ్వర్యంలో వెయ్యి మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్న 120 మీటర్ల జాతీయ జెండాని చేతభూని తిరంగ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. జరిగింది. ఏ. క్యాంపు ప్రాంతంలోని పాఠశాల ప్రాంగణం నుంచి బుధవారం పేట,ముఖ్య రహదారుల మీదుగా కర్నూలు కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా విద్యార్థులు మహాత్మా గాంధీ,భగత్ సింగ్,సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, సరోజిని నాయుడు తదితర స్వాతంత్ర్య సమరయోధుల



వేషధారణలో కనిపించి ప్రజలను ఆకట్టుకున్నారు. ర్యాలీ మొత్తం 'విదేశీ వస్తువులను బహిష్కరిద్దాం', 'దేశభక్తి జయహెూ' వంటి నినాదాలతో మార్మోగింది.మార్గమధ్యంలో పలువురు పౌరులు విద్యార్థులకు హర్షధ్వానాలు పలుకుతూ దేశభక్తి గీతాలతో వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల




డైరెక్టర్ గాయని రాజశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే మనకు ఈరోజు స్వేచ్ఛా వాయువులు లభించాయని,ఆ వారసత్వాన్ని గౌరవించడం ప్రతి పౌరుడిగా మన బాధ్యత అని అన్నారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# నంద్యాల కేంద్రంగా ప్రజాప్రతినిధుల నకిలీ లెటర్లతో మోసం.

## -విచారణ జరుగుతుందన్న నంద్యాల వన్ టౌన్ పోలీసులు.


DR.BYREDDY SHABARI

Member of Parliament (Lok Sabha)
Nandyal Constituency

Nandyal,
Dt.19.07.2025

TTD/BS/MP(LS)/Ndl PC/2025

To

The Joint Executive Officer,
Tirupathi Tirumala Devasthanam,
TIRUMALA.

Sub:- Request for TTD Darshan and Accommodation – reg.

<<<0>>>

Respected Sir,

I wis[illegible] that [illegible] Sanjeev Kumar, Adhaar No: 6696 [illegible] 98481 4473[illegible] his [illegible]ily (6 members in total) belon[illegible] Constituency vis[illegible] VIP BREA[illegible] Darshan of Lord Sri Ven[illegible] 06.08.2025.

I ther[illegible]fore [illegible] suitable Accommodation on 05.08.2025 and VIP BREA[illegible] 06.08.2025.

With Good Wishes,

Yours sincerely
(Dr. BYREDDY SHABARI)

NOTE: Please produce this letter along with ID proofs at the JEO office day before darshan date before 11am

Kurnool Convention Center, Near Maruthi Homes, Balaji Nagar,Santhosh Nagar,Kurnool-518006.





**నంద్యాల ఆగస్టు 14 (రిపబ్లిక్ న్యూస్)**
మోసానికి కాదేది అనర్హం అన్నట్లు నంద్యాల కేంద్రంగా ఏకంగా టి టి డి దర్శనం కోసం నకిలీ లెటర్ తయారు చేసి వేల రూపాయలకు అమ్ముకొని సొమ్ము చేసుకున్న వ్యక్తి పోలీసుల అదుపులో ఉన్నారని, భాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని నంద్యాల వన్ టౌన్ పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల వన్ టౌన్ పరిధిలోని బైర్ మల్ వీధిలో అద్దెకు నివాసం ఉంటున్న ఈ. వెంకటేశ్వర్లు అను యువకుడు నంద్యాల జిల్లా, కర్నూలు జిల్లాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అధికారిక లెటర్లను పోలీ ఉండేలా నకిలీ లెటర్లు తయారు చేస్తూ, ఏకంగా ప్రజా ప్రతినిధుల సంతకాలు కూడా పోర్జరీ చేసి వాటిని ఉద్యోగ బదిలీలకు, కొత్త ఉద్యోగాలకు, ఏకంగా తిరుమల దర్శనం కోసం తయారు చేసి వేలాది రూపాయలు నకిలీ లెటర్లు అమ్ముకొని సొమ్ము చేసుకున్నట్లు భాధితులు గురువారం నంద్యాల వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మోసం నంద్యాల ఎంపీ లెటర్, సంతకంను పోర్జరీ చేసి తిరుమల శ్రీ వెంకటేశ్వర్లస్వామి దర్శనం కోసం వెళ్లిన బాధితులకు బుధవారం 13వ తేదీన తిరుమల టి టి డి జే ఈ ఓ కార్యాలయంలో వద్ద బయటపడింది. ఇది ఎంపీ లెటర్ కాదు, నకిలీ లెటర్ అని దర్శనం లేదని చెప్పడంతో మోసం బయట పడింది. వెలుగోడు మండలం గుంతకంధాల గ్రామానికి చెందిన ఈ. వెంకటేశ్వర్లు అను యువకుడు నంద్యాల పట్టణంలోని బైర్మల్ వీధిలో అద్దెకు ఉంటూ ఈ మోసానికి పాల్పడినట్లు భాధితులు నెల్లూరు జిల్లా వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులే మోసం చేసిన వ్యక్తి వెంకటేశ్వర్లు



ను నంద్యాల వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణ లో వెంకటేశ్వర్లు నుంచి అనేక కొత్త కొత్త మోసాలు కూడా రాబట్టినట్లు తెలుస్తోంది. వెంకటేశ్వర్లు ఫోన్ డేటా ఆధారంగా బైర్మల్ వీధిలోని ఆయన అద్దెకు ఉంటున్న రూములో , ఆయన సొంత గ్రామం గుంతకంధాలలో కూడా పోలీసులు సోదాలు చేశారు. ఈ సోదాల్లో వెంకటేశ్వర్లు మోసాలు అనేకం ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేరుతో కొందరికి ఉద్యోగాలకు నకిలీ మంత్రి లెటర్లు కూడా తయారు చేసినట్లు, మట్కా నెంబర్లు, ప్రజా ప్రతినిధుల పోర్జరీ సంతకాలు కొన్ని లెటర్లు గుర్తించినట్లు తెలుస్తోంది. పట్టణం లోని సౌజన్య కాంప్లెక్స్ లోని మీ సేవా కేంద్రంలో వెంకటేశ్వర్లు నకిలీ ప్రజా ప్రతినిధుల లెటర్లు ప్రింట్ తీసినట్లు విచారణలో తెలుస్తోంది.

# ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.. .

## -మంత్రి టి.జి భరత్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మున్సిపల్, ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన మంత్రి టి.జి భరత్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 14)**
కర్నూలు నగరంలో పెరిగిపోతున్న ట్రాఫిక్‌కు వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అధికారులను ఆదేశించారు. నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్, డీఎస్పీ బాబు ప్రసాద్, ట్రాఫిక్ సీఐతో పాటు నగరంలోని పోలీస్ స్టేషన్ల సీఐలతో సమావేశం నిర్వహించారు. కర్నూలు నగరం విస్తరించి రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోందన్నారు. ఓల్డ్ టౌన్‌తో పాటు సిటీలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. దీన్ని పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఓల్డ్ సిటీలో వన్‌వే పెట్టడంతో పాటు వన్ సైడ్ పార్కింగ్ పెట్టాలని చెప్పారు. ఆటోల లైన్ సపరేట్‌గా పెట్టాలన్నారు. ఇందుకోసం అవసరమైన మార్కింగ్స్ ఏర్పాటుచేయాలన్నారు. ఇక ప్రధాన రోడ్లలో తోపుడుబండ్ల వల్ల ట్రాఫికు ఇబ్బంది కలగకుండా వారికి కేటాయించిన ప్రాంతాల్లోనే అమ్ముకునేలా మున్సిపల్, పోలీస్ శాఖలు సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. నగరంలోని రెడ్‌జోన్ లిస్టును పోలీస్ శాఖకు అందించి ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు చెప్పారు.

ఆర్టీసీ బస్సులను సిటీలో నుండి కాకుండా సిటీ బయట వెళ్లేందుకు ప్రణాళిక తయారుచేయాలని ఆర్టీసీ ఆర్.యం శ్రీనివాసులుకు చెప్పారు. అన్ని



బస్సులు ఒకేసారి బయటకు రాకుండా కొన్నింటిని సిటీలో నుండి మరికొన్నింటిని సిటీ బయట నుండి వెళ్లేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీని వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గే అవకాశం ఉందని చెప్పారు. దీనిపై నగరంలోని ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఇక సర్కిల్స్ వద్ద అవసరమైనంత స్థలాన్ని ఉపయోగించుకొని వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతలపై ఎస్పీతో మాట్లాడారు. వైన్ షాపులు ఉన్న ప్రాంతాల్లో పబ్లిక్‌కు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇక అవసరమైన అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పెట్టాలన్నారు. వీటన్నింటిపై ప్రణాళిక తయారుచేసుకొని పోలీస్, మున్సిపల్, ఆర్టీసీ అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. త్వరలో మరోసారి సమావేశమై పురోగతిపై చర్చిద్దామని మంత్రి టి.జి భరత్ చెప్పారు. నగర ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించడమే ధ్యేయమన్నారు. ఈ సమావేశంలో డిటిసి శాంతకుమారి పాల్గొన్నారు.

### తాగునీరు, సాగునీరు అందించేందుకు నీటి వనరుల

# మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నాం

## - జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 14(రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో ప్రజలు త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు లేకుండా నీటి వనరుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నీటి వనరుల మరమ్మత్తు, పునరుద్ధరణ మరియు పునర్ నిర్మాణం పథకం అమలుకు సంబంధించిన జిల్లా స్థాయి అమలు మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్



నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం (ఆర్ ఆర్ ఆర్) నిధుల తో నీటి వనరుల మరమ్మత్తు, పునరుద్ధరణ మరియు పునర్ నిర్మాణం పథకం కింద చెరువులు, జలాశయాలు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు తదితర నీటి వనరులకు మరమ్మత్తులు పునర్నిర్మాణం మరియు పునరుద్ధరణ పనులు చేపట్టడం జరుగుతోందన్నారు..ఇందుకు సంబంధించి జిల్లాలో మరమ్మతులు అవసరమైన నీటి వనరులు గుర్తించాలని జలవనరుల శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మున్సిపల్ అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు.. ఆ మేరకు జిల్లాలో రూ.167 కోట్ల అంచనా వ్యయంతో 137 పనులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ నివేదికను జిల్లా కమిటీ ఆమోదించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపడం జరుగుతోందని కమిటీ చైర్మన్,జిల్లా కలెక్టర్ తెలిపారు.సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, డిడబ్ల్యుఎంఏ పిడి వెంకటరమణయ్య, ఈ ఈ వెంకట రాముడు, ఈ ఈ వెంకట రాముడు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ మరియు ఇరిగేషన్ డిఈ లు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు శ్రీ కృష్ణాష్టమి, వరలక్ష్మి వ్రతం వేడుకలు

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 14 (రిపబ్లిక్ న్యూస్)**
వరలక్ష్మీ వ్రతం, శ్రీ కృష్ణాష్టమినీ పురస్కరించుకుని ప్రిన్సిపల్ మహమ్మద్ ఆల్తాఫ్ అధ్యక్షతన గురువారం స్థానిక మాధవనగర్ లోని నారాయణ పాఠశాలలో ముందస్తు సంబరాలు నిర్వహించారు. వేడుకలకు స్కూల్ ఎ జి ఎం అన్వర్ భాష ముఖ్య అతిథిగా హాజరై పండగల విశిష్టతను వివరించారు. వరలక్ష్మీ వ్రతం స్త్రీలు




ఆచరించే పండుగ, లక్ష్మీదేవి అనుగ్రహం కోరుతూ చేస్తారని, వరలక్ష్మీ వ్రతం ద్వారా లక్ష్మీదేవి అనుగ్రహంతో విద్యార్థులకు చదువులో మంచి ప్రతిభ, జ్ఞాపకశక్తి లభిస్తాయన్నారు. కృష్ణాష్టమి ప్రతి ఏడాది శ్రావణ మాసం క్రిష్ణ పక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు గోకులాష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగాజరుపుకుంటారని గుర్తు చేశారు. మహిళా ఉపాధ్యాయినిలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం నిర్వహించగా, చిన్నారులు శ్రీ కృష్ణ, గోపిక ల వేషధారణ అందరిని ఆక్టుకున్నాయి. ఏర్పాటు చేసిన పోటీలలో చిన్నారులు ఉట్టి కొట్టడానికి పోటి పడ్డారు. ఆనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ పాల్గొన్నారు.

# ఖాళీ స్థలాలు అపరిశుభ్రంగా ఉంచవద్దు

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు14(రిపబ్లిక్ న్యూస్)**
నగర పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలను యజమానులు అపరిశుభ్రంగా ఉంచరాదని, తక్షణమే పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ గురువారం ప్రకటనలో కోరారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి దోమలకు, పశువులకు నిలయం మారుతున్నాయన్నారు. దోమలు వృద్ధి చెంది నివాసాల్లోకి ప్రవేశిస్తున్నాయని, క్రిమికీటకాలు, పాములు సంచరంచే అవకాశం ఉందన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థల యజమానులకు ఇప్పటికే నోటీసులు జారీ చేస్తున్నామని, తదనంతరం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నోటీసులు అందేంత వరకు ఉండకుండా యజమానులు వెంటనే తమ ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# లింగమార్పిడి డబ్బులు ఇవ్వలేదని యువకుడు ఆత్మహత్య

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 14)**
లింగమార్పిడి కోసం తండ్రి డబ్బులు ఇవ్వలేదన్న మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కర్నూలులో సంచలనం రేపింది. నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి వీకర్ సెక్షన్ కాలనీలో నివసించే నిస్సార్ (24) గత పదిరోజులుగా తండ్రిని లింగమార్పిడి శస్త్రచికిత్స కోసం డబ్బులు ఇవ్వమని అడుగుతున్నట్లు సమాచారం. తండ్రి డబ్బుల్లేవని చెప్పడంతో, బుధవారం సాయంత్రం క్షణిక ఆవేశంతో ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. సమాచారం అందుకున్న సీఐ విక్రమ్ సింహ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# బ్రిడ్జిపై రక్షణ గోడలు నిర్మించాలని నిరసన

**బండి ఆత్మకూరు, ఆగస్టు 14, (రిపబ్లిక్ న్యూస్):-** మండల కేంద్రం బండి ఆత్మకూరులోని బస్టాండ్ సమీపంలో ఉన్న కుందూ నది వంతెన పై రక్షణ గోడలు నిర్మించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన చేపట్టారు. గురువారం ఆ పార్టీ అనుబంధ సంఘం ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి పూల వెంకటసుబ్బన్న,


ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకుల దృశ్యం

జిల్లా నాయకులు ఇటిక్యాల శివకుమార్ మండల అధ్యక్షులు అడ్డాకుల చిన్న సుబ్బరాయుడుల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుందునది బ్రిడ్జి పై రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదకరంగా మారిందన్నారు. బ్రిడ్జిపై నుంచి తరచూ నీటిలో పడటం వంటి ప్రమాదాలు జరిగే ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. రెండు రోజుల క్రితం ఒక వికలాంగుడు బ్రిడ్జిపై నుంచి పడి ప్రాణాలు పోగొట్టుకున్న ఘటన చోటుచేసుకుందన్నారు. ఇలాంటి ఘటనలు ఇప్పటికీ చాలా అనే జరిగాయని వీటిని దృష్టిలో ఉంచుకొని అధికారులు వెంటనే రక్షణ కోడలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. వీటితోపాటు భోజనం, కాకనూరు, పరమటూరు వద్ద ఉన్న వంతెన లకు రక్షణ గోడలు నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడాలని వారు విన్నవించారు. ఈ ప్రమాదాలపై స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టి సారించి వాటి నిర్మాణలకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగన్న, పాలుట్ల సురేష్, పారుట్ల తిరుపతి, మైనార్టీ నాయకులు ఖాజా, చికెన్ బాషా, బాలస్వామి, మద్దిలేటి, నాగేశ్వరావు, నందయ్య తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం పలు వివాహ వేడుకలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారితో పాటు వినోద్ పాటిల్, సతీష్ సెట్,విట్టల్ రెడ్డి, రఘువ రెడ్డి,గురునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల,ఒంటిమిట్టలో ప్రజాస్వామ్యం గెలిచింది

### ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీరఘురామ్



**జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు14(రిపబ్లిక్ న్యూస్)**
పులివెందులలో తెలుగుదేశం విజయంతో ప్రజాస్వామ్యం గెలిచినట్లయిందని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం శ్రీరఘురాం వ్యాఖ్యానించారు30 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్య బద్ధంగా పులివెందులలో ఎన్నికలు జరిగాయని, అక్కడి ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడంతో తెలుగుదేశం ఘన విజయం సాధ్యమైందని అన్నారు. ఒక ఉప ఎన్నికతో పులివెందుల కోట బద్దలైంది. దశాబ్దాల బానిస సంకెళ్లను తెంచేసి పులివెందుల గడ్డపై టీడీపీ జెండా ఎగిరింది ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవానికి ఒక రోజు ముందే పులివెందుల ప్రజలకి స్వేచ్ఛ వచ్చింది పులివెందుల, ఒంటిమిట్టల్లో విజయం సాధించిన అభ్యర్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## యోగా పోటీలలో ప్రతిభ కనబరిచిన కేశవరెడ్డి విద్యార్థులు



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 14(రిపబ్లిక్ న్యూస్ )**
నగరంలోని కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలో గత రెండు రోజులుగా కర్నూలు జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలలో నగరంలోని వెంకటరమణ కాలనీలోని కేశవరెడ్డి విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి ఓవరాల్ గా ద్వితీయా స్థానాన్ని కైవసం చేసుకుని కర్నూలు డీఈవో శామ్యూల్ పాల్ చే బహుమతిని అందుకున్నారు. వజ్రాసనం, త్రాడాసనం, త్రికోణాశనం, భుజంగాసనం, ధనురాసనం, పాదాసనం, పద్మాసనాలలో ప్రతిభను కనబరిచి యజ్ఞిత (2వ స్థానాన్ని), రమ్య (4వ స్థానాన్ని), నిత్య (4వ స్థానాన్ని) ధరణీధర్ (4వ స్థానాన్ని) కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు యన్. కేశవరెడ్డి మాట్లాడుతూ నేడు సరైన వ్యాయామం లేక నిరంతర పని భారం చేత ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యం పాలవుతున్నారు. అందుచేత తమ విద్యార్థులకు చదువులతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకునే యోగసనాలు ప్రతినిత్యం విద్యార్థుల చేత చేయిస్తూ వారి ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపడంలో తమ పాఠశాలలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు.ఈ క్రమంలోనే తమ విద్యార్థులు గత రెండు రోజులుగా జరిగిన జిల్లాస్థాయి యోగ పోటీలలో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి యోగా పోటీలకు అర్హత సాధించినందుకు వారిని అభినందించారు. 6 వ తారీఖున జరగబోయే రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో కూడా తమ విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

## దివంగత నేత మాజీ యం.పి నూతన కాల్వ రామకృష్ణారెడ్డి కి నివాళ్ళు



**పుంగనూరు ప్రతినిధి 14 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**
దివంగత నేత నూతనకాల్వ రామకృష్ణారెడ్డి వర్థంతి సందర్భంగా చౌడేపల్లి మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన వార్డుమెంబర్ నుండి యం. పి స్థాయి కి అనగా గ్రామీణ స్థాయి నుండి న్యూఢిల్లీ స్థాయికి ఎదిగిన ఓటమి ఎరగని నాయకుడని, అలాగే ఆయన మనకు శాసన సభ్యులుగా,పార్లమెంట్ సభ్యులుగా పనిచేశారని,ఆయనను కొనియాడారు.ఆయన నుండి నేటి నుండి నేటితరం యువత ఆయన్ను ఆదర్శంగా తీసుకొని, చాలా నేర్చుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ఆడికృతిక మహోత్సవ ఆహ్వానం



**పుంగనూరు ప్రతినిధి ఆగస్టు 14 ( రిపబ్లిక్ న్యూస్)**పెద్దపంజాణి మండలం, కొత్తవీరప్పల్లి లో వెలసిన యోగ నందీశ్వర ఆలయం లో ఆడికకఆడికృతిక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని,శనివారం, 16 వతేది యోగనందీశ్వర స్వామి ఆలయం లో వెలసిన బాలసుబ్రమణ్యస్వామి వారికి కృతిక కావిళ్ళు చెల్లించబడును., ఈ కార్యక్రమం లో ఉదయం ఐదుగంటలకు గణపతి, శివుడు, పార్వతీదేవికి, పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, ఆరుగంటలకు బాలసుబ్రమణ్యస్వామి వారికి ద్వాదశ కుంబాభిషేకం, తదుపరి మూలమంత్రోచ్చారణ, పుష్పకావిళ్ళు చెల్లిచబడునని, కావున భక్తులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోని, స్వామి వారి కృపకు పాత్రులుకాగలరనినిర్వాహకులు తెలియజేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 14, (రిపబ్లిక్ న్యూస్):**
ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి కుమారుడు ప్రణయ్, సాయి రోహిత రెడ్డిల వివాహ వేడుకకు వైఎస్ఆర్ సీపీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరయ్యారు. గురువారం అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీలోని ఇంద్రప్రస్థ జిఎంఆర్ గ్రౌండ్ లో అంగరంగ వైభవంగా జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు సాయి రోహిత, ప్రణయ్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.

## మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ కుమార్తె వివాహానికి హాజరైన సురభి నవీన్



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 14 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణ బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్, తాజా మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ కుమార్తె వివాహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ కోరుట్ల పట్టణంలో గురువారం హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. సురభి నవీన్ కుమార్ వెంట బిజెపి, బిజెవైయం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి బీజేపి జిల్లా ఉపాధ్యక్షుడిగా పత్రి రామక్రిష్ణ



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15రిపబ్లిక్ న్యూస్**
భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా పత్రి రామకృష్ణను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ప్రకటించారు. రామకృష్ణ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేశారు. గతంలో నారాయణఖేడ్ బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా పని చేశారు. మరోసారి జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షురాలికి కృతజ్ఞతలు తెలిపారు.

## నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఆఫీసులో హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు

**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15రిపబ్లిక్ న్యూస్**
భారీ వర్షాల నేఫథ్యంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు చేసినట్లు సబ్ కలెక్టర్ ఉమా హారతి తెలిపారు. దీంతో ప్రజలు ఏమైనా సమస్యలు ఎదుర్కొంటే తక్షణ సహాయం అందించవచ్చని పేర్కొన్నారు. కావున సబ్ డివిజన్ పరిధిలో వర్షాల వల్ల ఏ సమస్య తలెత్తినా వెంటనే 9550375297, 9177324845 నంబర్లకు సమాచారం ఇవ్వాలని దీంతో త్వరితగతిన సమస్యను పరిష్కరించే అవకాశం ఉంటుదని పేర్కొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేసి దేశభక్తిని చాటుకుందాం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయకులు సురభి నవీన్ కుమార్





**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 14 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేసి దేశభక్తిని చాటుకుందామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా అభియాన్' కార్యక్రమంలో భాగంగా గురువారం కోరుట్ల పట్టణంలోని సురభి నవీన్ కుమార్ నివాసంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి గుండెల్లో జాతీయత ఉప్పొంగే విధంగా, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైయం పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్, సీనియర్ నాయకులు గిన్నెల అశోక్, సోరుపాక రమేష్, గుంటుక నాగరాజు, తుక్కారాం గౌడ్, సాడిగే మహేష్, కస్తూరి జ్ఞానేశ్వర్ తదితర బిజెపి, బిజెవైయం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇండియన్ పోలీస్ మెడల్ కు ఇద్దరు జగిత్యాల జిల్లా పోలీసుల ఎంపిక

### - ఎస్పీ అశోక్ కుమార్





**రాయికల్ ఆగస్టు 14. ( రిపబ్లిక్ న్యూస్)**
విశిష్ట సేవలందించినందుకుగాను కేంద్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిషాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కి ఎంపిక అయన ఇద్దరు పోలీస్ అధికారులుఅని ఎస్పీ అశోక్ కుమార్ పత్రిక ప్రకటనలో తెలిపారుఇండియన్ పోలీస్ మెడల్ కి ఎంపిక అయిన పోలీస్ అధికారులను అభినదించరు జిల్లా ఎస్పీ విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు.పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను కేంద్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిషాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కి ఎంపిక అయన స్పెషల్ బ్రాంచ్ ఏ స్ ఐ రాజేశుని శ్రీనివాస్, మల్యాల పోలీస్ స్టేషన్లో ఏ స్ ఐ గా విదులు నిర్వహిస్తున్న రుద్ర కృష్ణకుమార్ ను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా 11 మంది పోలీస్ అధికారులకు ఇండియన్ పోలీస్ మెడల్ రాగా జిల్లా నుండి ఇద్దరు పోలీసు అధికారులు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారురాజేశుని శ్రీనివాస్ 1989 లో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరి 2012 లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి మరియు 2019 లో ఏ స్ ఐ గా పదోన్నతి పొందినారు. 2012 సంవత్సరంలో రాష్ట్ర పోలీసు సేవా పథకంకు మరియు 2019 లో ఉత్తమ సేవా పథకం కు ఎంపిక కావడం జరిగింది. 36 సంవత్సరాలు గా ఎలాంటి రిమార్క్ లేకుండా పోలీస్ డిపార్ట్మెంట్ కు చేస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చే ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక కావడం జరిగిందిరుద్ర కృష్ణ కుమార్ 1989 లో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరి 2017 లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి మరియు 2021 లో ఏ స్ ఐ గా పదోన్నతి పొందినారు. 2022 సంవత్సరంలో రాష్ట్ర పోలీస్ సేవా పథకం కు ఎంపిక కావడం జరిగింది. 36. సంవత్సరాలుగా ఎలాంటి రిమార్కు లేకుండా పోలీస్ డిపార్ట్మెంట్ కు చేస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చే ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ పోలీస్ మోడల్ కు ఎంపిక కావడం జరిగింది.

## వివాహ వేడుకలో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15రిపబ్లిక్ న్యూస్**సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాణిక్య ప్రభు కుమార్తె వివాహ వేడుకలో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురువారం జరిగిన ఈ వేడుకలో ఎమ్మెల్యేతో పాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లత విజేందర్ రెడ్డి, కొండాపూర్ నాయకులు మల్లేశం, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్ ను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ







**చిత్తూరు : ( రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 14**
79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్ ను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు ఇంచార్జ్ అడ్మిన్ శ్రీ ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు.
జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ పెరేడ్ మైదానంలో ఆగస్టు 15 న ఘనంగా నిర్వహించే 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భద్రత, బందోబస్తు మరియు పోలీసుల కవాతు రిహార్సల్స్ ను అడిషనల్ ఎస్పీ గారు పరిశీలించారు.భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వేళ చిత్తూరు %ఱుజ% పెరేడ్ గ్రౌండ్స్ నందు ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించడానికి ఈరోజు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు ఇంచార్జ్ అడ్మిన్ శ్రీ ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు మరియు జిల్లా పోలీసు అధకారులు, సిబ్బంది %ఱుజ% పెరేడ్ గ్రౌండ్స్ నందు పెరేడ్ రిహార్సిల్స్ నిర్వహించారు. ఏ.ఆర్. డి.ఎస్పీ శ్రీ చిన్ని కృష్ణ గారు పెరేడ్ కమాండర్ గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా అడిషనల్ ఎస్పీ గారు జాతీయ పతాకము ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించి పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల పరేడ్ ప్రదర్శన పరిశీలించారు.
ఈ కార్యక్రమం అనంతరం అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం నాడు మరింత ఉత్సాహంగా కవాతు ప్రదర్శన చేయాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ రోజున జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీస్ కవాతు, శకటాల ప్రదర్శన, తదితర వేడుకలకు విచ్చేయనున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజలకు కల్పించాల్సిన భద్రత మరియు సౌకర్యాలను సమీక్షించి, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై అధికారులకు పలు సూచలను తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ శ్రీ శివానంద కిషోర్, చిత్తూరు సబ్-డివిజన్ డి.ఎస్పీ శ్రీ టి.సాయినాథ్, ఏ.ఆర్. డి.ఎస్పీలు శ్రీ మహబూబ్ బాష, శ్రీ చిన్ని కృష్ణ, 1 టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ మహేశ్వర, ఆర్.ఐ.లు శ్రీ చంద్రశేఖర్, శ్రీ సుధాకర్, ఆర్.ఎస్.లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.